లోపించిన పారిశుధ్యం

• ఫలించని ప్రైవేట్ పరం • చెత్తమయమవుతున్న రోడ్లు • పట్టించుకోని అధికారులు

గద్వాలటౌన్, మే 19 : మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. దీంతో రోడ్లన్నీ చెత్తమయమయ్యాయి. చెత్త సేకరణ ప్రైవేట్ పరం చేసినా ఫలితం మాత్రం శూన్యం. చెత్త సేకరణ సక్రమంగా లేదన్న ఉద్దేశ్యంతో కలెక్టర్ ఆదేశాల మేరకు చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రైవేటీ కరణ చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. తీర్మానం చేసిందే తడవు చెత్త సేకరణను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారు. కానీ చెత్త సేకరణ బాధ్యతలు చేపట్టిన సదరు ప్రైవేట్ ఏజెన్సీ మాత్రం అనుకున్న స్థాయిలో చెత్త సేకరణ చేపట్టడం లేదు. ప్రతి రోజూ చెత్త సేకరణ చేపట్టాల్సిన ఉన్నా చేపట్టడం లేదు. ప్రతి మూడు, నాలుగు లేదా ఆరు రోజులకోసారి చెత్త సేకరణను చేపడుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. పోగైన చెత్తను ఇండ్లల్లో పెట్టుకోలేక రోడ్లపై ప్రజలు పారవేస్తున్నారు. దీంతో రోడ్లన్నీ చెత్తమయమవుతున్నాయి. ఎక్కడ చూసినా చెత్తనే దర్శనమిస్తుండడంతో ప్రజలు మున్సిపాలిటీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెత్త సేకరణ జరిగేదని కానీ చెత్త సేకరణ ప్రైవేటీకరణ చేసిన తర్వాత ఇబ్బందులు మొదలయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త సేకరణ చేపట్టిన ప్రైవేట్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. చెత్త సేకరణ గతంలోనే బాగుండేదని ప్రైవేట్ ఏజెన్సీ వాళ్లు వచ్చాక ఆధ్వానంగా మారిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త సేకరణను ఎప్పటిలా చేపట్టాలని కోరుతున్నారు.

గంటవీధిలో రోడ్డుపై వేసిన చెత్త

ప్రజలకు వీరభద్రుడి ఆశీస్సులు ఉండాలి

• పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, మే 19: వీరభద్ర స్వామి ఆశీస్సులతో ఈప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలు, పాడిపంటలతో జీవించాలని ఎక్సైజ్‌శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. మండలంలోని మాందాపూర్‌లో వీరభద్రస్వామి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలను ఆదివారం ప్రారంభించారు. ముందుగా స్వామివారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్తులందరూ సమష్టిగా వీరభద్రుడి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా మాజీసర్పంచ్ జయరాములుసాగర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు తాగునీటి సమస్యను మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లారు. ఈపోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరుకు చెందిన టీసీఆర్ అభిలాశ్‌రెడ్డి ఎడ్ల జత మొదటిస్థానంలో నిలిచాయి. విజేతగా నిలిచిన ఎడ్ల యజమానికి రూ.60వేల నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు. నంద్యాల జిల్లా గున్యమాన్ దిన్నె గ్రామానికి చెందిన రాంభూపాల్‌రెడ్డికి చెందిన ఎడ్లు ద్వితీయ స్థానంలో నిలువగా రూ.50వేల నగదు, గుంటూరు జిల్లా కుందెనపల్లి గ్రామానికి చెందిన పీఆర్ మెమోరియల్ ఎడ్ల జత మూడోస్థానంలో నిలువగా రూ.40వేల నగదు, నంద్యాల జిల్లా పీఆర్‌పల్లి గ్రామానికి చెందిన నాగయ్యకు చెందిన ఎడ్ల జత నాలుగోస్థానంలో నిలువగా రూ.30వేలు, కర్నూల్ జిల్లా వల్కూర్ గ్రామానికి చెందిన దొడ్డికాడి తిరుమలేశ్ చెందిన ఎడ్ల ఐదోస్థానంలో నిలువగా యజమానికి రూ.20 వేలు, వనపర్తి జిల్లా పెద్దదగడ గ్రామానికి చెందిన గోపాలకృష్ణ ఎడ్ల జత ఆరోస్థానంలో నిలువగా రూ.10వేల నగదు అందజేశారు. వీరభద్రస్వామి బ్రహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, కాంట్రాక్టర్ తిరుపతయ్యసాగర్‌లతోపాటు పలువురు నాయకులను నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బండలాగుడు పోటీలను వీక్షించేందుకు సమీప గ్రామాల ప్రజలు ఎక్కువ మొత్తంగా చేరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ సింగిల్‌విండో వైస్ చైర్మన్ ముంతా భాస్కర్‌యాదవ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి గోవర్ధన్‌సాగర్, బ్రహ్మం, పుల్లారావు, మాజీ సర్పంచ్ జయరాములుసాగర్ పాల్గొన్నారు.

బండలాగుతున్న వృషభరాజములు

మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలి

• వనపర్తి డీఈవో గోవింద రాజులు

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న డీఈవో గోవిందరాజులు

వీపనగండ్ల, మే 19 : మండలంలో మొత్తం 18పాఠశాలలో టాయిలెట్, వాటర్ సంపు, ఎల్కట్రిసిటీ, చిన్న చిన్న మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డీఈవో గోవింద రాజులు తెలిపారు. మండలకేంద్రంలోని బాలుర జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. పాఠశాలలను పునఃప్రారంభించక ముందే కనీస సౌకర్యాల పనులను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లలితమ్మ, సీఆర్‌పీ వెంకటేశ్ పాల్గొన్నారు.

పంట వ్యర్థాలను వినియోగించుకుందాం

వీపనగండ్ల, మే19 : పొలంలోని వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకుంచుకొని భూమిలోని సారాన్ని పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఏవో ఢాకేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలో ప్రధానంగా వరి పంటను సాగు చేస్తున్న రైతులు పొలంలోని చెత్త వ్యర్థాలను నిప్పుతో అంటించడం వలన భూమిలోని ముఖ్యమైన పోషకాలను కోల్పోవడంతో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి పొందడం కష్టమన్నారు. పొలంలోని ఒక టన్ను వరి గడ్డిని తగలబెట్టడం వలన 5.5 కేజీల నత్రజని, 2.3 కేజీల భాస్వరం, 25 కేజీల పొటాషియం. 400 కేజీల సేంద్రియ ఎరువును కోల్పోవడం జరుగుతుందన్నారు. దీంతో సేంద్రియ కర్బనం తగ్గిపోయి గ్రీన్ హౌజ్ ఎఫెక్ట్‌తో వాయు పదార్థాలు ఎక్కువై వాయు కాలుష్యానికి దారి తీస్తుందన్నారు. పొలంలోని వ్యర్థాలను పశువుల మేత కోసం, బయోగ్యాస్ జీవన ఎరువులుగా, కంపోస్ట్ ఎరువు తయారీగా ఉపయోగించుకొని భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు.

మాట్లాడుతన్న ఢాకేశ్వర్ గౌడ్

కత్నా క్యాంపు విజయవంతం

కొత్తకోట,మే19 : పట్టణంలోని అమినుల్ మిస్కిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాత్న క్యాంపు విజయవంతమైనట్లు ఆ ట్రస్టు అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాత్న చేయించుకోవడం వల్ల ఒక్కొక్కరికీ రూ. 5వేల ఖర్చు వస్తుందని, ఈ ఖర్చును అమినుల్ మిస్కిన్ ట్రస్ట్ భరిస్తుందన్నారు. కార్యక్రమంలో గఫార్, ఫయాజ్, జావీద్, రహిన్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

• మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, మే 19 : దేవుళ్ల అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా , ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని మానాజీపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీరప్ప చౌడేశ్వరి ఉత్సవాల్లో మాజీ మంత్రి పాల్గొని పూజలు చేశారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికగా ఉత్సవాలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి సాగు, తాగునీరు సమృద్ధిగా అందించినందుకు పల్లెల్లో ప్రజల ఆదాయ మార్గాలు పెరిగి సుఖ సంతోషాలతో పండుగలు నిర్వహించుకుంటున్నారని, అది రైతులపై కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధి అని కొనియాడారు. పండుగల వల్ల ప్రజల్లో భక్తి భావాలు పెరిగి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. మహోత్సవాలు నిర్వహిస్తున్న కమిటీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, కురుమూర్తియాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, జెడ్పీటీసీ సామ్యనాయక్, ఎంపీటీసీ నాగన్నయాదవ్, వెంకట్‌నారాయణరెడ్డి, శివన్న, సుక్క కృష్ణయ్య ఉన్నారు.

బీరప్ప మహోత్సవంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

శతాధిక వృద్ధురాలి మృతి

గట్టు, మే 19 : మండలకేంద్రంలో శతాధిక వృద్ధురాలు మల్లంపల్లి ఎల్లమ్మ(101) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందారు. ఈమెకు ముగ్గురు కుమారులు, నలుగురు కూతుళ్లు. ఎల్లమ్మకు 111మంది దాకా మనవళ్లు, మనవరాళ్లు, ముని మనవళ్లు, ముని మనవరాళ్లు ఉన్నారు. ఎల్లమ్మ ఐదుతరాల వారిని చూసింది. ఇదిలా ఉండగా వయస్సు మీరడంతో ఇటీవలనే అనారోగ్యానికి గురై మంచానికి పరిమితమైంది. నిన్నమొన్నటి వరకు తన పనులు తానే చేసుకునేది ఎల్లమ్మ. కాగా ఎల్లమ్మ అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు

మల్లంపల్లి ఎల్లమ్మ(ఫైల్)

బాధిత కుటుంబాలకు పరామర్శ

కొత్తకోట, మే 19 : మండలంలోని అమడబాకుల గ్రామానికి చెందిన హరిజన్ వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన ముష్టి మన్నెమ్మ మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాల సభ్యులకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట ఎంపీటీసీ శశిరెడ్డి, సురేంద్రాచారి, ఆకుల రాములు, వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, సైదు, నాగభూషణం, రాముడు, రామ్ ఉన్నారు.

నివాళులర్పిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

హైలెవల్ వంతెనను సత్వరమే పూర్తి చేయాలి

అయిజ, మే 19: పట్టణంలోని పెద్దవాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులు సత్వరమే పూర్తి చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో అఖిలపక్ష కమిటీ నాయకులు బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు సమావేశం నిర్వహించారు. అఖిలపక్ష కమిటీ నాయకుల ఆందోళనతో దిగొచ్చిన అధికార యంత్రాంగం విద్యుత్ టవర్ల మార్పిడి, అప్రోచ్ రోడ్డు నిర్మించేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడం జరిగిందని, పనులు చేపట్టడంలో అలసత్వం ప్రదర్శించడంతో పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని అఖిలపక్ష కమిటీ నాయకులు పేర్కొన్నారు. నిత్యం అధికారులు, కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి వానకాలంలో వచ్చే సమస్యలు దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో వంతెన పనులు చేపట్టేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే పులికల్ బీటీ రోడ్డు పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. అయిజ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు అఖిలపక్ష కమిటీ కృషిచేయాలని తీర్మానించారు. పలు అంశాలపై చర్చించేందుకు ఈనెల 26న పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించనున్నట్లు అఖిలపక్ష కమిటీ నాయకులు వెల్లడించారు.

వంతెన పనులపై చర్చిస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

కల్యాణలక్ష్మి సరే..తులం బంగారం ఏమైంది

• మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద

వనపర్తి, మే 19 : సీఎం రేవంత్‌రెడ్డి సార్.. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పథకాలు యథావిధిగా ఇవ్వడానికా ప్రజలు మీకు అధికారం ఇచ్చింది అని మాజీ కౌన్సిలర్, రాష్ట్ర బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల శారద ప్రశ్నించారు. పట్టణంలోని సంతబజార్ కాలనీలో మహిళలతో కలిసి ఆదివారం ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం కోసం రూ.752కోట్లు మంజూరు చేసినట్లు అట్టహాసంగా ప్రకటించి మహిళలను మభ్యపెట్టాడాని ఆక్షేపించారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఇచ్చిన పథకాలకు మించి ఇస్తామని దొంగహామీలు ఇచ్చి ఓట్లు దండుకొని ఇప్పుడు పాత పథకాలనే యథావిధిగా అమలు చేస్తామంటే ఊరుకోనే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికల హామీలో కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామన్న ఊసేలేదన్నారు. అలాగే మహిళలకు రూ.2500 ఇస్తామని, అర్హులైన యువతులకు స్కూటీలు, గ్యాస్ సబ్సిడీలు ఇస్తామని, స్వయం ఉపాధి కింద సబ్సిడీ రుణాలు అందిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కిట్టు పథకాన్ని కొనసాగిస్తామని మాట తప్పుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు, మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తించి వాటిని అమలు చేసేవరకు పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని, ఎక్కడిక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పేందుకు సన్నద్ధం కాలవాన్నారు.

కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరుతున్న మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద

అ'పూర్వ' సమ్మేళనం

పెద్దమందడి, మే 19 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04 ఏడాదిలో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. రెండు దశాబ్దాల పాటు కలిసిన స్నేహితులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు శివరాజలింగం, రామచంద్రయ్య, షఫీ, ప్రసాద్, వరలక్ష్మి, లక్ష్మీప్రసన్న, సునీత, ఇందిరలను పూర్వ విద్యార్థులు సన్మానించారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు రాజు, శివయ్య, శశి, నాగేశ్, శివ, మల్లేశ్, అశోక్ తదితరులు ఉన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, మే 19 : మండలంలోని దగడపల్లి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 ఏడాదిలో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించి ఒకే వేదికపై చేరుకొని సందడి చేశారు. స్నేహితులు అప్యాయంగా పలుకరించుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారాన్ని అందిస్తామని పూర్వ విద్యార్థులు చెప్పారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, యునస్‌ఖాన్, అజీమ్‌పాషా, రాధాకృష్ణ, అరుణ, జ్యోతి, వెంకటరమణ, రాణి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దమందడి: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

దగడపల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

వనపర్తి టౌన్, మే 19 : కమ్యునిస్ట్ గాంధీ, మార్గదర్శి, పేదల గొంతుక పుచ్చలపల్లి సుందరయ్య అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏసీ ఫంక్షన్ హాల్ నందిహిల్స్‌లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, స్వతంత్ర్య సమరయోధుడు, కుల వ్యవస్థను నిరసించిన ప్రజల మనిషి సుందరయ్య అని ఆయన సేవలను కొనియాడారు. నిజాయితీతో సైకిల్‌పైనే శాసనసభకు వెళ్లాడని, తెలంగాణలో ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో గిరిరాజాచారి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నర్సింహశర్మ, కో-ఆర్డినేటర్ సింగిరెడ్డి పరమేశ్వర్, సీపీఐ నాయకులు గోపాలకృష్ణ, రమేశ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు గంధం గట్టయ్య, ఎండీ బాలేమియా ఉన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, మే 19 : రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్‌రాములు అన్నారు. ఆదివారం సుందరయ్య వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐఎం నాయకులు కోటకొండ చెన్నయ్య, చిరంజీవి, హామాలి సంఘం నాయకులు నాగరాజు, మన్యం, గోపాల్, అజయ్ పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, మే 19 : సీపీఐఎం వ్యవస్థాపకుడు, స్వతంత్ర సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో సీపీఎంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి వెంకటేశ్, సీఐటీయూ నాయకులు ఆర్ఎన్ రమేశ్, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం నాయకుడు అజయ్ పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న సీపీఎం జెండా కట్ట వద్ద సుందరయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న ఆయన సైకిల్‌పై సమావేశాలకు వెళ్లి ప్రజల సమస్యలపై చర్చించేవారని అలాంటి నాయకుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తిలో నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు

మదనాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు

జోగుళాంబను దర్శించుకున్న ప్రముఖులు

అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్లు

అలంపూర్, మే 19: పట్టణంలోని జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్(మల్టీ జోన్-1) రాజేందర్‌సింగ్,(మల్టీ జోన్-2) డైరెక్టర్ యాదగిరి దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురేందర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చకులు శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారితోపాటు ప్రిన్సిపాల్ పిండి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అయిజ, మే 19: అయిజ, గట్టు, మల్దకల్, గద్వాల మండలాల్లోని సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 7నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అయిజ విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈ గోవిందు ఆదివారం ప్రకటనలో తెలిపారు. అయిజ పట్టణంలోని 132/33, జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని అయిజ, అయిజ టౌన్, గట్టు మండలంలోని మిట్టదొడ్డి, గొర్లఖాన్‌దొడ్డి, మల్దకల్ మండలంలోని బిజ్వారం, బూడిదపాడు, గద్వాల మండల పరిధిలోని కాకులారం 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏడీఈ కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మే 19 : నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కోసం ఎస్టీ అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.శ్రీనివాస్ తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తుందని తెలిపారు. స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు ఈ పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాస్టర్స్, పీహెచ్‌డీ రిసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోగా overseas tribal.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు

వడ్డేపల్లి, మే 19: మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులో పోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి జయంతి సందర్భంగా నిర్వహించిన జాతరలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను మాజీ జెడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు ప్రారంభించారు. పోటీలు ఆహ్లాదంగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. పరుగుపందెంలో మొదటి స్థానంలో బుడమొర్సుకు చెందిన వినోద్, రెండోస్థానంలో విజయ్ గెలుపొందారు. అలాగే స్లోబైక్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లప్ప, తిమ్మప్ప, తిమ్మారెడ్డి, లాల్, బీచుపల్లి, వేణు, మాదన్న, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

అధ్యక్షుడిని సన్మానిస్తున్న యాదవులు

వనపర్తి, మే 19: జిల్లా గొర్రెల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన చంద్రమోహన్ యాదవ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని డీఎస్‌బీసీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కురుమూర్తియాదవ్ మాట్లాడుతూ యాదవ కుటుంబం నుంచి వచ్చిన చంద్రమోహన్ న్యాయసేవలో ప్రజలకు మరింత సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.అనంతరం డీఎస్‌బీసీయూ అధ్యక్షుడు, డైరెక్టర్లు శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చంద్రయ్యయాదవ్, నాగేంద్రయాదవ్, కొల్